ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9963891967

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం, మార్చి 12, 2026 పేజీలు : 10

# ఎల్‌పీజీ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాలు
- బ్లాక్ మార్కెటింగ్, నిల్వల దాచివేతపై కఠిన చర్యలు
- జిల్లా స్థాయిలో ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ ఎల్‌పీజీ లభ్యతను నిరంతరం పరిశీలించాలని సూచించారు.

నిల్వ కేంద్రాలు, డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో ఎల్‌పీజీ స్టాక్ పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించడంతో పాటు నిల్వ దాచివేత, అక్రమ మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్, అనధికార వినియోగాన్ని - మిగతా 2లో..



పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163

# అమలు

## మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు కట్టుదిట్టమైన భద్రత



**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)** జిల్లాలో నిర్వహించనున్న పదో తరగతి ఎస్ఎస్ సి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పి. సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్‌లలో మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (పాత సెక్షన్ 144 సీఆర్‌పీసీ) - మిగతా 2లో..

# శభాష్ ఎంఈవో

- బాగీర్తిపల్లి పురుగుల అన్నం ఘటనతో..
- వరుస తనిఖీలతో బెంబేలెత్తించిన ఎంఈఓ
- వారం రోజుల్లో మెనూ ఫాలో అయ్యేలా చర్యలు
- ఉపాధ్యాయుడు రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు పెట్టాలి
- మరోమారు తనిఖీలతో మధ్యాహ్న భోజన పథకంతో సంతృప్తి
- మెనూ పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని అందించకపోతే కఠిన చర్యలు
- ఎంఈఓ రాజగంగారెడ్డి



2 లో

# పునాదులపై కేసులు



2 లో

- ఇందిరమ్మ ఇండ్ల పై మొదలులోనే ఆశ భంగం
- 5 ఇండ్ల పై కేసు నమోదు
- లంచం ఆశించి పేదలపై పెత్తనం
- లబ్ధిదారులను పట్టి పీడిస్తున్న లైన్ మెన్ బ్రహ్మం
- డిడిలు చెల్లించిన అక్రమంగా కేసు నమోదు
- శాఖ పరమైన చర్యలు తీసుకోని తక్షణమే సస్పెండ్ చేయాలని ఐదు కుటుంబాల డిమాండ్

# ఎల్‌పీజీ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

కట్టడి చేయాలని తెలిపారు. అవసరమైతే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎనర్జీ సప్లై మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఢ జిల్లా మేజిస్ట్రేట్ చైర్మన్‌గా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కన్వీనర్‌గా ఉండగా, పోలీస్, రెవెన్యూ, రవాణా, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్య, సంక్షేమ శాఖల అధికారులు మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారని తెలిపారు.
డిస్ట్రిబ్యూటర్లు తమ డెలివరీ సిబ్బంది వినియోగదారుల నుండి అదనపు ధరలు వసూలు చేయకుండా చూడాలని, గృహ వినియోగదారులకు సరిపడా ఎల్‌పీజీ సిలిండర్లను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ సంస్థలు కూడా తమ వద్ద ఉన్న గ్యాస్ నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు.
గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం, నిల్వ ఉంచడం వంటి చర్యలను కట్టడి చేయాలని, అలాంటి వారిపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1955లోని సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేయాలని తెలిపారు.

గ్యాస్ కొరతపై అపోహలు వద్దు

ఇదిలా ఉండగా రాష్ట్రంలో ఎల్‌పీజీ సరఫరాపై వినియోగదారుల్లో గందరగోళం నెలకొన్న నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
అమెరికా--ఇరాన్ యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందన్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.
రాష్ట్రంలో ప్రస్తుతం 810 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుండగా, మొత్తం కోటి 29 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు. రోజుకు సుమారు 2.5 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదు కాలేదని చెప్పారు.
అపోహలను ఆసరాగా చేసుకుని గ్యాస్ నిల్వ చేయడం, అక్రమ మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై ఇప్పటివరకు 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.
పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే గ్యాస్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని మంత్రి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163

# అమలు

అమలు చేయనున్నట్లు వెల్లడించారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లాలోని మొత్తం 144 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని తెలిపారు.
ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురికి మించి గుంపులుగా చేరడం నిషేధం. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం లేదా మైకులు, డిజేలతో ఊరేగింపులు చేయడం నిషేధమని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు కేంద్రాల సమీపంలోని ఇంటర్నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.
పరీక్షలు సజావుగా సాగేందుకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కేంద్రాల వద్ద అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచుతామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు మరియు ఇతర నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ కమిషనర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శభాష్ ఎంఈవో

కామారెడ్డి (ఆర్ సి) మార్చ్ 13, బిక్కనూరు (ప్రజా జ్యోతి)

బిక్కనూరు మండలంలోని భాగ్యత్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 7 వా తేదీన పురుగుల అన్నం ఘటనపై విద్యార్థిగా ప్రత్యేక దృష్టి సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా, ఆహారం విషయంలో ఎటువంటి అవకతవకలు జరిగిన సహించబోనని ప్రధానోపాధ్యాయుడికి శోకస్ నోటీసులను జారీ చేశారు. ఈ ఘటనతో అప్రమత్తమై మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికతనిఖీలతో చెమటలు పట్టించాడు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులతో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఇందులో మెనూ ప్రకారం సాంబారు, వెజిటబుల్ కర్రీ, గుడ్డులను పరిశీలించి ఆహారం రుచిగా శుచిగా ఉందని ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను, వంట సిబ్బందిని అభినందించారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారం రోజుల్లో మధ్యాహ్న భోజన అమలు తీరును ఒక తాటిపైకి తెచ్చిన తీరును చూస్తే విద్యార్థుల పట్ల, వారి ఆరోగ్యం పట్ల మండల విద్యాధికారి రాజగంగారెడ్డి తీసుకుంటున్న శ్రద్ధ అభినందనీయమని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్యాల రేఖ, ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు సిద్ధమ్మ, సుజాత,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# పునాదులపై కేసులు

కామారెడ్డి (ఆర్ సి) మార్చి 13 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలని సాకారం చేయాలన్న ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అపశృతి. కామారెడ్డి జిల్లా,రాజంపేట మండలం, తలమడ్ల గ్రామానికి చెందిన లైన్ మెన్ బ్రహ్మం.ఐదుగురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు శేఖర్ గౌడ్, దుబ్బాగౌడ్, పరశురాం గౌడ్, సత్యం, కిష్టయ్యలపై కరెంట్ డీడీలు చెల్లించినప్పటికీ, లంచం ఆశించి కేసులు నమోదు చేసి వారిని వేధింపులకు గురి చేస్తున్నాడని లబ్ధిదారులు వాపోయారు. సొంతింటి కల సహకారం అవుతుందని సంతోషపడాలో, లేక అక్రమ కేసులకు బలైతున్నందుకు బాధపడాలో తెలియక లబ్ధిదారులు తలలు పట్టుకుంటున్నారు. డీడీల చెల్లింపులో ఆలస్యం జరిగినందుకు,కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడం తో తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని లబ్ధిదారులు కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు తక్షణమే స్పందించి శాకాపర్యమైన చర్యలు తీసుకొని బ్రహ్మమును విధుల నుండి తొలగించాలని ఐదు కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కామారెడ్డిలో ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల మాంబ 586వ జయంతి



**- మొల్ల మాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి**

**- టీఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**

కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)

తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహా తొలి తెలుగు కవయిత్రి ఆత్మకూరి కుమ్మర మొల్ల మాంబ 586 వ జయంతిని కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టీఆర్‌కేఎస్) కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి టీఆర్‌కేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమార్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల తన ప్రతిభతో తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించుకుంటూ కుమ్మరి సంఘం నాయకులు మొల్ల జీవితం, సాహిత్య సేవలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, సంతోష్ కుమార్, భూమయ్య, విట్టల్, సత్యనారాయణ, బిక్షపతి, రమేష్, సత్యం, అంజయ్య, కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

- ఆపరేషన్ కవచ్ దొంగతనాల నియంత్రణే లక్ష్యం
- పాత నేరస్తుల కదలికలపై పోలీసుల డేగ కన్ను.
- ప్రజల కంటి నిండ నిద్ర కోసం పోలీసుల పహారా:

సిబ్బందితో కలిసి టీ తాగుతూ ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ.





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)**

ప్రజల ప్రాణాలకు రక్షణ కవచంలా, నేరగాళ్ల గుండెల్లో వణుకు పుట్టించేలా కామారెడ్డి జిల్లా పోలీస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరంతర నిఘా నేత్రం 'ఆపరేషన్ కవచ్'. నగరం నిద్రపోతున్నా, రహదారులు నిశ్శబ్దంగా ఉన్నా. ప్రతి మలుపులోనూ పోలీసుల పహారా ఉంటూ, అటు దొంగతనాల నియంత్రణకు, ఇటు రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఒక పటిష్టమైన ఆయుధంగా మారింది. 'మనం మేల్కొని ఉంటేనే జిల్లా ప్రశాంతంగా నిద్రపోతుంది' అనే నినాదాన్ని గుండెల్లో నింపుకుని, చీకటి ముసిరిన వేళ ప్రజల కంటి నిండా నిద్ర కోసం తమ కంటి రెప్ప వాల్చకుండా కాపలా కాసే కర్తవ్యంలో భాగంగా. జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, స్వయంగా అర్ధరాత్రి వేళ క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు. శాంతిభద్రతల పరిరక్షణలో కీలక భూమిక పోషిస్తున్న 'ఆపరేషన్ కవచ్' తనిఖీలను ఆకస్మికంగా పర్యవేక్షిస్తూ, నిశీధిలో కూడా ప్రజలలకు భరోసాగా నిలిచారు."ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. దొంగతనాలు జరగకుండా అరికట్టడమే ప్రధాన లక్ష్యంగా సాగుతున్న ఈ తనిఖీల్లో, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా అనుమానాస్పద వ్యక్తులను "పాప్లిన్" (పాపులేషన్) డివైస్ ద్వారా శుక్రవారం 285 మందిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినదని, అదే విధంగా నేర చరిత్ర ఉన్నవారిని జల్లెడ పడుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా, అప్రమత్తంగా ఉండాలని విధుల్లో ఉన్న సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు.ఆపరేషన్ కవచ్‌లో భాగంగా జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొత్తం 305 మందిని తనిఖీ చేయగా 14 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. అనంతరం సిరిసిల్ల రోడ్ చౌరస్తా వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను పర్యవేక్షిస్తూ, అక్కడే విధుల్లో ఉన్న సిబ్బందితో కలిసి ఎస్పీ టీ, స్నాక్స్ తీసుకుంటూ వారిని ఉత్సాహపరిచారు. నిశీధిలో నిరంతరం శ్రమిస్తున్న సిబ్బంది సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, అలసటకు లోనవకుండా ప్రజల భద్రతే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. చివరగా, ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ.. పోలీసులు మీ ప్రాణాల కోసం, ఆస్తుల రక్షణ కోసం 24/7 పహారా కాస్తున్నారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ బి.చైతన్య రెడ్డి, కామారెడ్డి ఎస్హెచ్ఓ నరహరి, మాచారెడ్డి ఎస్హెచ్ఓ అనిల్, సదాశివనగర్ ఎస్హెచ్ఓ పుష్ప రాజు, ఎల్లారెడ్డి ఎస్హెచ్ఓ మహేష్, నసరూళ్ళబాద్ ఎస్హెచ్ఓ రాఘవేంద్ర, బాన్స్ వాడ యస్ఐ రాములు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాత్రి విధుల్లో పాల్గొన్నారు.

# గడిల ధనలక్ష్మి జ్ఞాపకార్థం ముస్లింలకు తోపాల పంపిణీ






**కామారెడ్డి రూరల్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో గడిల ధనలక్ష్మి గారి జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిల నరసింహులు ముస్లిం సోదరులకు తోపాలను అందజేశారు. సమాజంలో సోదరభావం, ఐక్యత పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ గడిల ధనలక్ష్మి గారి సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి జ్ఞాపకార్థంగా అవసరమైన వారికి సహాయం చేయడం సమాజానికి మంచి సందేశం ఇస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా గడిల నరసింహులు మాట్లాడుతూ ధనలక్ష్మి గారి జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ముస్లిం సోదరులకు తోపాలను అందజేయడం ద్వారా పరస్పర సౌహార్దం, ఐక్యత మరింత బలపడుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో గర్గుల్ గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్, శంకర్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొని ముస్లిం సోదరులకు తోపాలను అందజేశారు. అలాగే గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గడిల ధనలక్ష్మి గారి సేవలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. సమాజంలో పరస్పర సహకారం, మానవతా విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ముస్లిం సోదరులు మరియు ఇతర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

**నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):**


నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి నిర్మాణానికి చినుర్ గ్రామానికి చెందిన కొండ మీరాతాయి రూ.21 వేల 111 విరాళాన్ని అందజేశారు.శుక్రవారం అయ్యప్ప సేవా సమితి సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్,ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,గోపాల్ పేట్ గ్రామ సర్పంచ్ వంశీ గౌడ్, అయ్యప్ప సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా పాఠశాల అడ్మిషన్లు

### - ఎంఈఓ ఆనంద్ రావు

**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజాజ్యోతి)**




మండల కేంద్రంలోని క్రీడా పాఠశాలల అడ్మిషన్ల జరుపబడునని నాలుగవ తరగతి విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకున్న విద్యార్థులకు సోమవారం 16వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామారెడ్డి ప్రాంగణంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించి సెలక్షన్ చేయబడుతుందని ఇట్టి పోటీలోని విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆయా పాఠశాలల నుండి అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 16వ తేదీ న రామారెడ్డి పరేడ్ గ్రౌండ్ కు ఉదయం 9 గంటల వరకు చేరుకోవాలని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## మెడికల్ క్యాంపు నిర్వహణ

### - డాక్టర్ సురేష్



**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండలం ఉప్పల్ వాయి రెసిడెన్షియల్ స్కూల్లో క్యాంపు మెడికల్ క్యాంపు వైద్యాధికారి డాక్టర్ సురేష్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో 22 మంది సిక్ చిల్డ్రన్ కి రక్త పరీక్షలు నిర్వహించడం మరియు వాళ్లకి తగిన చికిత్స , హెల్త్ సిబ్బంది తో సుమారు 100 స్టూడెంట్స్ కి హిమోగ్లోబిన్ పరీక్ష ను రక్తహీనత కోసం ఆర్ బి ఎస్ కే సిబ్బంది. పరీక్ష చేశారు. అందులో ఎనిమిది మందికి ఎనీమియా చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ హెల్త్ ఎడ్యుకేటర్ భీమ్, ఆర్బిఎస్కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతి బాబు, ఆర్బిఎస్కె వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదం జరుగుతే ఎవరు బాధ్యత..!

**డోంగ్లి మండల (ప్రజాజ్యోతి) ఎతీఎష్ట్రఅ 13**

రోడ్డు పక్కకి గుంత ప్రమాదకరంగా పొంచి ఉన్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామ ప్రజల ఆవేదన

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో దగ్గర ప్రాంతంలో రోడ్డు పక్కనే గత కొన్ని 10 రోజులు గా గుంత ప్రమాదకరంగా మారింది.ఈ గుంత వల్ల వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎవరైనా ప్రమాదశాత్తు అందులో పడితే మాత్రం ప్రాణాలు పోయినట్టే డోంగ్లి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వ్యాపారం చేసేవారు లేదా జాబ్ కు వెళ్లేవారు ఈ రోడ్డు ద్వారా ప్రయాణం చేస్తారు.

ఏదైనా ప్రమాదం జరిగితే హడావుడి చేసే అధికారులు ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను మాత్రం చేపట్టడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# సాదా సీదాగా ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

## -రూ.18 వేలు రీకవరీకి ఆదేశం






**నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలో 2024 నుంచి మార్చి 2025 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సాదాసీదాగా జరిగింది.శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపిడి వామన్ రావు అధ్యక్షతన ఈ ప్రజావేదిక నిర్వహించారు.మండలంలోని 27 గ్రామా పంచాయితీలకు చెందిన క్షేత్ర సహాయకులు నిర్వహించిన పనులపై జిల్లా రిసోర్స్ పర్సన్ సురేష్ జరిపిన ఆడిట్ ను పంచాయతీల వారీగా చదివి వినిపించారు. అనంతరం ఏపిడి వామన్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం 2024-25 లో నాగిరెడ్డిపేట్ మండలంలో రూ.4 కోట్ల 15 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధికి సంబంధించి 267 పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.జిల్లాలో ఉపాధి పనుల్లోభాగంగా మాచారెడ్డి మండలంలో ఎక్కువ పని దినాలు నమోదవుతున్నాయని,దొంగ్లీ మండలంలో తక్కువ పనిదినాలు నమోదవుతున్నాయన్నారు తెలిపారు.జిల్లాలో 20వేల 498 పనిదినాలనాలను కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు .రికార్డుల పరంగా కొలతలు తప్పుగా నమోదు చేసిన టిఏ సంతోష్ కు రూ.18 వేలు రీకవరీకి ఆదేశించామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్,ఎంపీఓ ప్రభాకర్ చారీ,ఏపీవో సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ సొసైటీ పరిధిలోని రైతులు ఎఫ్ పీఓ లో సభ్యత్వం పొందాలి.

## -మార్కెటింగ్ కమిటీ ఎక్స్ పర్ట్ ఆలీహుస్సేన్



నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):

తాండూర్ సొసైటీ పరిధిలోని సభ్యత్వం ఉన్న రైతులు,నూతన రైతులు తప్పనిసరిగా ఎఫ్ పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)లో సభ్యత్వం తీసుకోవాలని సొసైటీ మార్కెటింగ్ కమిటీ ఎక్స్ పర్ట్ ఆలీహుస్సేన్ సూచించారు.శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండలంలోని అక్కంపల్లి గ్రామా పంచాయితీ కార్యాలయంలో జిల్లా సహకార సంస్థ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ పీఓ లో ప్రతి రైతు సభ్యత్వం పొందాలని,సభ్యత్వానికి రూ.2000 చెల్లించాల్సి ఉంటుందనన్నారు.తద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.రాష్ట్రంలో 311, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ సంస్థలు మంజూరయ్యాయని అందులో భాగంగా నాగిరెడ్డిపేట్మండలంలోని తాండూర్ సొసైటీకి ఒకటి మంజూర అయిందని ఇందులో 750 మంది సభ్యులు ప్రతి సభ్యులు రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే మొత్తం 15 లక్షల రూపాయలు జమవుతాయి అందుకు కేంద్ర ప్రభుత్వం 15 లక్షల రూపాయలు ఇచ్చి ఇందులో ఉన్న భాగస్వామిలకు లాభం వచ్చేటటువంటి వ్యాపారాలు చేసుకోవచ్చని సూచించారు.కాబట్టి తాండూర్ సొసైటీలో పరిధిలోని రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అక్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండారం వెంకగౌడ్,ఉప సర్పంచ్ కొత్తపేట శ్రీనివాస్,సొసైటీ పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకమిటీ వైస్ చైర్మన్ గా దివిటీ కిష్టయ్య




**నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):** వ్యవసాయరంగంలో రాష్ట్ర ప్రభుత్వ నుండి వచ్చే పథకాలను రైతులకు అందేలా చూసేందుకు ఏర్పాటుచేసిన ఆత్మ కమిటీ ఎల్లారెడ్డి నియోజకవర్గ వైస్ చైర్మన్ గా దివిటి కిష్టయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా కిష్టయ్య మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి నాకు ఈ అవకాశం కల్పించినా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు,మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ నుండి వచ్చే ప్రతి పథకాన్ని రైతుల అందరికీ అందేలా చూస్తానని తెలిపారు.

# నేటి నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

- పది పరీక్షలకు సర్వం సిద్ధం
- ఎంఈఓ ఆనంద్ రావు





**రామారెడ్డి మార్చ్ 13 (ప్రజాజ్యోతి)**
రామారెడ్డి మండల జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ రామారెడ్డి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు నేటి నుండి ప్రారంభం ఈ పరీక్షలకు గాను 531 మంది విద్యార్థులు పరీక్షలు హాజరవుతారని తెలిపారు. ఈ యొక్క సెంటర్ పరిధిలో రామారెడ్డి హై స్కూల్ నుండి 196 మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ ఉప్పల్వాయి 173 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ రెడ్డిపేట్ 162 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ యొక్క పరీక్షలు ఈనెల 14 నుండి వచ్చేనెల 13 వరకు కొనసాగుతాయని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన సమయానుసారం విద్యార్థులు ఉదయం 9 గంటలకు సెంటర్ వద్ద ఉండాలని, పరీక్షల సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగుతాయని, విద్యార్థులు అధైర్య పడకుండా పది పరీక్షలు విజయవంతంగా పూర్తి చేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ వాచ్ లాంటి వస్తువులను అనుమతించడం జరగదని ఎంఈఓ ఆనంద్ రావు తెలిపారు.

# గాంధారిలో విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్.ఐ ఆంజనేయులు

**గాంధారి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయిన సందర్భంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు భవిష్యత్తు, సెలవుల్లో పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలపై గాంధారి ఎస్.ఐ ఆంజనేయులు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకర్షణలకు లోనై ప్రేమ వ్యవహారాల్లో పడిపోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. పోక్సో చట్టం, ప్రస్తుతం జరుగుతున్న వివిధ నేరాలు, డ్రగ్స్ ప్రభావం గురించి వివరించారు. ఎండాకాలంలో ఈతలకు వెళ్లి ప్రమాదాలకు గురికాకూడదని, బైకులపై నిర్లక్ష్యంగా రైడ్స్ చేయవద్దని హెచ్చరించారు.అలాగే విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని సరైన ప్రణాళిక రూపొందించుకుని లక్ష్య సాధనకు కృషి చేయాలని ఎస్.ఐ ఆంజనేయులు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువుల పంపిణీ

**బీర్కూర్, ప్రజా జ్యోతి మార్చ్ 13**
బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుమ్మరి తుకాబాయి అనే బాధిత కుటుంబానికి 5000 విలువ చేసే నిత్యవసర వస్తువులను అందజేశారు. గత నెల 21న కుమ్మరి తుకాబాయి ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో పాక్షికంగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ బీర్కూర్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం చేశారు.ఈ సందర్భంగా బియ్యం, పప్పులు, నూనె, కూరగాయలు వంటి నిత్యవసర సరుకులను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ మాట్లాడుతూ, సమాజంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో ఐక్యత, మానవత్వం పెరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




# మహిళా సమైక్య భవనానికి భూమిపూజ

రాజంపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)
రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామంలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ పట్లే రోజా కృష్ణారావు చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మహిళా సంఘాల సమావేశాలకు సొంత భవనం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకుని భవన నిర్మాణానికి మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బాలకృష్ణ, సహాయ ప్రాజెక్టు అధికారి రాజారెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్ అన్వేష్, గ్రామ పెద్దలు దిలీప్, కమలాకర్, సతీష్, సిద్ధరాములు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి పది పరీక్షలు

**-మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు పరీక్షలు**

**-మండలంలో హాజరుకానున్న 365 మంది**

నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి):

నేటి నుండి పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి.నాగిరెడ్డిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు,లింగంపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి సంగారెడ్డి గ్రామం నుండి రెగ్యులర్ విద్యార్థులు 365 మంది పరీక్షకు హాజరు కానున్నారు.ఆరు సబ్జెక్టులు ఏడు పేపర్లకు గాను పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్,తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్ లో 200 మంది విద్యార్థులు,తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 165 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.ఈ రెండు పరీక్షా కేంద్రాలకు గాను 19 మంది ఇన్విజిలేటర్లు,ఇద్దరు చీఫ్ సూపరిండెంట్




లు,ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లను నియమించారు.మొత్తం ఏడు ప్రభుత్వ పాఠశాల నుంచి 365 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి తెలిపారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

**-మండల విద్యాధికారి వెంకట్ రెడ్డి**



నాగిరెడ్డిపేట మండలంలో శనివారం నుంచి పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పేట్, తెలంగాణ ఆదర్శ పాఠశాలలోని పరీక్ష కేంద్రాల్లో 365 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

**-ఎస్సై భార్గవ్ గౌడ్**



నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి.పరీక్షా కేంద్రానికి నిర్ణీత సమయానికి 20 నిమిషాల ముందే చేరుకోవాలి.కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-గ్రామా సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి.**

**-పరీక్షల్లో 10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు**

**-ఎగ్జామ్ కిట్టు అందజేసిన వరకంతం బాల్ రెడ్డి**

సదాశివనగర్, మార్చి 13 (ప్రజాజ్యోతి)

పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ్ ఫలితాలు సాధించాలని మర్కల్ గ్రామా సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి అన్నారు.శుక్రవారం సదాశివనగర్ మండలంలోని మర్కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయ స్ఫూర్తి కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. పదవ తరగతి వార్షిక సంవత్సర పరీక్షలు దృష్టిలో ఉంచుకొని సెల్ ఫోన్ లకు టీవీలకు అంకితం కాకుండా పుస్తకాలపై దృష్టి సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలని బాగా చదివే విద్యార్థులకు భవిష్యత్తులో ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని అన్నారు.పదవ పరీక్షల్లో 10 కి 10 జి.పి.ఏ సాధించిన విద్యార్థులకు 10000 రూపాయలు బహుమతిగా అందజేస్తానని అన్నారు.అనంతరం గ్రామానికి చెందిన వరకంతం బాల్ రెడ్డి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని వితరణ చేశారు.

**వరకంతం బాల్ రెడ్డి మాట్లాడుతూ:--**

నేను చదువుకున్న పాఠశాలకు నా వంతు సాయంగా విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందజేయడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని అన్నారు. ఆటలు ఆడడం ద్వారా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, పోలీస్ శాఖ, మొదలగు వాటిలో ఉద్యోగాలు సాధించే అవకాశం ఉన్నందున నేను చదువుకున్న పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కోచింగ్ కార్యక్రమాన్ని మర్కల్ విద్యార్థులకు నా వంతు సాయంగా వ్యాయామ ఉపాధ్యాయులచే సమ్మర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కార్యక్రమాన్ని కూడా మన మర్కల్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నిర్వహిస్తానని అన్నారు. ఇదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకొని పలు రకాల డిపార్ట్మెంట్స్ ఆర్మీ, నేవీ,ఎయిర్ ఫోర్స్, ఉద్యోగాలలో స్థిరపడిన వారిని ఆదర్శంగా తీసుకొని చదువు ఆటల పట్ల దృష్టి సారించాలని అన్నారు. నేను ప్రస్తుతం కామారెడ్డి ఆర్కే డిగ్రీ కళాశాలలో విద్య బోధన చేస్తున్నాను పదవ తరగతి పూర్తి చేసిన తర్వాత కెరీర్ గైడెన్స్ ఇంటర్మీడియట్,డిగ్రీ వృత్తి విద్య కోర్సులు ఏ విధమైన సమాచారం కొరకు నన్ను సంప్రదిస్తే విద్య పట్ల విద్యార్థులకు తగు సూచనలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య కిరణ్. ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దోకూరి శోభ, వార్డు మెంబర్స్ జైపాల్ రెడ్డి. ప్రవీణ్ యాదవ్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘ భవనాల మంజూరుపై ఎమ్మెల్యేకు పాలాభిషేకం



**రాజంపేట మార్చి 13 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం ఆరగొండ గ్రామానికి రెండు మహిళా సంఘ భవనాలు మంజూరు చేయడంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ సహకారం అందించడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సొంత భవనాలు కల్పించడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ తుల రవి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు సుమలత, సిద్దవ్వ, సీసీ సాయిబాబా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చౌదరి రాజు, సీనియర్ నాయకులు నర్సింలు, సట్టిగారి రవి, నారాయణ, భాస్కర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చద్మల్ తాండలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



**గాంధారి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని చద్మల్ తాండలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఈ పనులు ప్రారంభమయ్యాయి.రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సి దేవిసింగ్, ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్ అరిగే ధర్మతేజ

**బాన్సువాడ ఆర్ సి మార్చ్ 13 ప్రజా జ్యోతి**


బీర్కూర్ మండల కేంద్రంలోని మసీద్ ఆవరణలో శుక్రవారం గ్రామ సర్పంచ్ అరిగేధర్మ తేజ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఇఫ్తార్ ఏర్పాటు చేసిన సర్పంచ్ ధర్మతేజ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.. అనంతరం ముస్లిం సోదరులు మాట్లాడుతూ.. రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు చేపట్టిన ఉపవాస దీక్షను గ్రామ సర్పంచ్ ధర్మతేజ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్ ముస్లిం సోదరులు,మత పెద్దలతో కూర్చుని సహపంక్తి భోజనం చేశారు.. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇస్రోజీవాడిలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

### రంజాన్ మాసం సందర్భంగా సౌహార్ద వాతావరణంలో కార్యక్రమం – భారీగా హాజరైన గ్రామ ప్రజలు





గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని, యువతకు మంచి సందేశాన్ని ఇస్తాయని అభిప్రాయపడ్డారు.

**కామారెడ్డి రూరల్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు సాయంత్రం ఉపవాస విరమణ సమయంలో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేసి వారికి ఆతిథ్యం అందించారు. ఈ కార్యక్రమం గ్రామంలో సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. హిందూ––ముస్లిం సోదరభావాన్ని చాటుతూ ఆటో యూనియన్ సభ్యులు ముస్లిం సోదరులకు ప్రేమతో ఆతిథ్యం అందించడం విశేషంగా నిలిచింది. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఉపవాసం పాటిస్తూ సాయంత్రం ఇఫ్తార్ ద్వారా ఉపవాస విరమణ చేసే ఆచారాన్ని గౌరవిస్తూ ఈ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్రోజీవాడి ఆటో యూనియన్ అధ్యక్షుడు రాజకుమార్, క్యాషియర్ కదారి మల్లేష్, కోకట్ల రమేష్, చెట్టుకూరి ప్రవీణ్, బాల మల్లు, దుబ్బాక సంతోష్, కంచర్ల రవి, చింతం రవి చెట్టుకురి అశోక్ దేవుని రాజు ఎస్పీ మహేందర్ చెట్కూరి మహేష్ డిష్ ప్రవీణ్ చైనీస్ తదితరులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.అలాగే ముస్లిం సోదరులు యాసీన్, అనిఫ్, మక్బూల్, అజిత్, సర్వదిన్ తదితరులు పాల్గొని ఇఫ్తార్ విందులో భాగస్వాములయ్యారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ పరస్పర ప్రేమ, సోదరభావం, సహనానికి ప్రతీక అని తెలిపారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందకరమని అన్నారు. భవిష్యత్తులో కూడా సామాజిక ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## పది పరీక్షల కు బందోబస్తు

### –ఎస్ఐ పి. రాజశేఖర్



రామారెడ్డి మార్చ్ 13 (ప్రజాజ్యోతి)
మండల కేంద్రంలో నేటి నుండి వచ్చే నెల 13 వరకు నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్సై పి.రాజశేఖర్ తెలిపారు.
విద్యార్థులు పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలు పెట్టుకోవాలని, లక్ష్య సాధనలో ఎన్ని అడ్డంకులు వచ్చినా భయపడకుండా ముందుకు సాగాలని సూచించారు.తమ చదువుల సమయంలో అనేక కష్టాలు ఎదురైనా కృషితోనే ఉన్నత స్థాయికి చేరుకుంటామని, పరీక్షల సమయంలో విద్యార్థులు పకడ్బందీగా మనోధైర్యంతో పరీక్షలు రాయాలని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్పోర్ట్స్ స్కూల్ ఎంపికలపై ఎం ఈ ఓ శ్రీహరి సూచనలు



**గాంధారి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలం నుండి స్పోర్ట్స్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఆన్‌లైన్ దరఖాస్తు ఫారాలను ఈ నెల 16వ తేదీ సోమవారం రోజున ఎంఆర్‌సీ కార్యాలయంలో అందజేయాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 17, 18 తేదీలలో గాంధారి జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఎంపిక ప్రక్రియ నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులు తప్పనిసరిగా హాజరై ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని సూచించారు.

## రెండు అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సూపర్వైజర్



**కామారెడ్డి రూరల్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలను అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ ఈరోజు సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న సేవలు, పోషకాహార పంపిణీ, హాజరు నమోదులు, పరిశుభ్రత పరిస్థితులను ఆమె సవివరంగా పరిశీలించారు. చిన్నారులు ఆరోగ్యంగా పెరిగేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతున్నాయా అనే అంశంపై ఆమె ప్రత్యేకంగా దృష్టి సారించారు.తనిఖీ సందర్భంగా కేంద్రాలలో ఉన్న చిన్నారులతో మాట్లాడిన సూపర్వైజర్ పద్మజ వారి ఆరోగ్యం, చదువుపై ఆసక్తి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రీ–స్కూల్ విద్యా కార్యక్రమాలు పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు. పిల్లలు ప్రతిరోజూ కేంద్రానికి హాజరవుతూ విద్యా కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు.
ఈ సందర్భంగా పిల్లలకు అందజేస్తున్న పోషకాహారాన్ని కూడా ఆమె పరిశీలించారు. చిన్నారులకు గుడ్లు (ఎగ్స్), బాల అమృతం వంటి పోషకాహారం సమయానికి అందిస్తున్నారో లేదో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం సరైన విధంగా అందితేనే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, అందువల్ల ప్రభుత్వం అందిస్తున్న అన్ని ఆహార పదార్థాలను నియమితంగా పంపిణీ చేయాలని సూచించారు.
అంగన్వాడి కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, పిల్లలకు అందించే ఆహారం శుభ్రంగా తయారు చేసి పంపిణీ చేయాలని టీచర్లు, ఆయాలకు సూచించారు. అలాగే పిల్లల హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుని పని చేయాలని చెప్పారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్య విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి తెలిపారు.అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యకలాపాలు మరింత మెరుగ్గా కొనసాగాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి చిన్నారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ బల్బుల వితరణ



**నాగిరెడ్డిపేట్,మార్చి13(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలోని విద్యుత్ స్థంబాలను గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి రూ.30 వేలు విలువచేసే విద్యుత్ బల్బులను శుక్రవారం వితరణ చేసినట్లు గ్రామ సర్పంచ్ మన్నే వెంకటి తెలిపారు . ఈ సందర్భంగా ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామంలోని వీధి స్థంబాలకు మూడు రంగులు కలిగిన విద్యుత్ బల్బులను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. పుట్టిన ఊరి కోసం తన వంతు సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో విద్యుత్ బల్బులను అందజేయడం జరిగిందని విఠల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి విద్యుత్ బల్బులు వితరణ చేసిన విఠల్ రెడ్డి ని గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొల్లు నర్సింహ రెడ్డి,వెంకట్ రెడ్డి,నర్సింహారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మురళిగౌడ్,గోపాల్ పేట్ సర్పంచ్ వంశీ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ లు బాలాజీ, గులాం హుస్సేన్, పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కామారెడ్డిలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేయాలి

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డిలో పారిశ్రామిక వాడ (ఇండస్ట్రియల్ కారిడార్) కేంద్ర భారీ పరిశ్రమలు ఒ ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ని దేశ రాజధాని ఢిల్లీలో కలిసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశారుజిల్లా కేంద్రంలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చెయటమే కాకుండా జిల్లా కేంద్రంతో పాటు 7 మండలాలలో యువతకి, మహిళలకి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు సంఘటితంగా నూతన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ కి విన్నవించినట్లు ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, విద్యావంతులైన యువకులు, మహిళలకి కొదవ లేదని, వారిని భాగస్వామ్యం చేస్తూ పరిశ్రమలు నెలకొల్పితే ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకోవడమే కాకుండా ఉత్పాదకత పెరిగి అభివృద్ధి చెందిన ప్రాంతంగా కామారెడ్డి ప్రాంతానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంత్రిగారు మౌఖిక ఆదేశాలు జారీ చేసి సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) ఇతర విభాగాల వారితో సమగ్ర విచారణ చేపడతామని మంత్రి సూచించినట్లు తెలిపారు.



# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - ప్రమాదంలో ఇస్రోజీవాడి గ్రామస్తులు

## ఇందిరమ్మ ఇళ్లపైగా కరెంటు లైన్లు...
## మరమ్మత్తుల్లేని ట్రాన్స్‌ఫార్మర్‌తో గ్రామంలో ఆందోళన








**కామారెడ్డి రూరల్ మార్చి 13 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని కొన్ని ఇందిరమ్మ ఇళ్లపైగా ప్రమాదకరంగా విద్యుత్ లైన్లు వెళ్లడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొన్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు మూడు నెలలుగా ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లపైగా కరెంటు లైన్లు వెళ్లడం వల్ల అక్కడ నివసిస్తున్న కుటుంబాలు భయాందోళనకు గురవుతున్నాయి. ముఖ్యంగా వర్షాకాలం లేదా గాలి ఎక్కువగా వీచే సమయంలో లైన్లు కిందకు వంగి ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. చిన్నపిల్లలు బయట ఆడుకుంటున్నప్పుడు లేదా ఇంటి పైకప్పుపై పనులు చేస్తున్నప్పుడు ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు భయపడుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

ఇదే కాకుండా గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కూడా గత రెండు మూడు సంవత్సరాలుగా సరైన విధంగా మరమ్మత్తులు చేయకపోవడంతో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన లైన్లను సక్రమంగా అమర్చకుండా జై వైరుతో కట్టడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విధంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన లైన్లు ఎప్పుడైనా తెగిపడి పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలను గ్రామ ప్రజలు పలుమార్లు లైన్‌మెన్, విద్యుత్ శాఖ ఏఈ, మండల మరియు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామ ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

ఈ విషయంపై స్పందించిన గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లపైగా వెళ్లే ప్రమాదకర విద్యుత్ లైన్లను వెంటనే మార్చాలని, అలాగే గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు తక్షణమే మరమ్మత్తులు చేసి సురక్షితమైన విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జిల్లా మరియు మండల స్థాయి విద్యుత్ శాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఈ సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని కూడా హెచ్చరిస్తున్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 13**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం రోజున 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఆరోగ్య శిబిరంలో జిల్లా నుండి స్పెషలిస్ట్ డాక్టర్లు చికిత్స అందించడం జరిగింది. ఎముకలు కీళ్ల వ్యాధి నిపుణులు(ఆర్థోపేడి క్ )కంటి వ్యాధి నిపుణులు (ఆప్తాల్మాలజీ),స్త్రీ వైద్య నిపుణులు,(గైనకలజీ )దంత వైద్య నిపుణులు (డెంటల్ ) సాధారణ వ్యాధుల నిపుణులు (జనరల్ మెడిసిన్ ) వచ్చారు. 311 మంది రోగులకు చికిత్స అందించడం జరిగింది.ఎముకలు కీళ్ళు వ్యాధిగ్రాస్తులు 37,స్త్రీ వైద్య నిపుణులకు సంబంధించి15,కంటి వ్యాదులు 24,చిన్నపిల్లలు 02,దంత సంబంధిత వ్యాదులు 7,జనరల్ వ్యాదులు 221,మహిళలందరికి అన్ని రకాల పరీక్షలు రక్తపరీక్షలు నిర్వహించారు.. గర్భాశయ సంబంధిత వ్యాధులు మరియు క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వాటి పరీక్షలు చేయబడినవి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ షారోణ్ పైని క్రిస్టినా తెలియజేయుచున్నారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని జిల్లా మలేరియా అధికారి ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్,పి.ఓ డాక్టర్ వెంకటేష్ సందర్శించారు.




# తెలంగాణ రాష్ట్రంలోని పోస్టాఫీసులో భద్రాద్రి శ్రీ సీతా రామచంద్ర కళ్యాణ తలంబ్రాలు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)**

తెలంగాణ పోస్టల్ సర్కిల్, శ్రీ రామ నవమి సందర్భంగా భద్రాద్రిలో నిర్వహించే శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవంలోని పవిత్ర "తలంబ్రాలు" మరియు ప్రసాదాన్ని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తుల ఇళ్లకు నేరుగా పంపిణీ చేసే ప్రత్యేక సేవను అందిస్తోంది.

గత సంవత్సరాల మాదిరిగానే, భక్తులు భద్రాద్రికి ప్రయాణించాల్సిన అవసరం లేకుండా పవిత్ర తలంబ్రాలను పొందేందుకు తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోంది. రాష్ట్రంలోని అన్ని పోస్టాఫీసుల ద్వారా భక్తులు క్రింది సేవలను పొందవచ్చు.

సేవ పేరు --- ప్రసాద వివరాలు సేవా రుసుము

1. అంత్రాలయ అర్చన -- కళ్యాణ తలంబ్రాలు

భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ (1 ముత్యం, కుంకుమ, మిశ్రీ మరియు కాజు గింజలు కలిగి ఉంటుంది)

రూ. 450/-

2. ముత్యాల తలంబ్రాలు

భద్రాచల సీతారామ స్వామి కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ (1 ముత్యం కలిగి ఉంటుంది)

రూ. 151/-

భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని పొందవచ్చు. శ్రీ సీతా రామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తుల గృహద్వారాలకు పంపిణీ చేయబడతాయి. 27 మార్చి 2026న భద్రాద్రిలో నిర్వహించనున్న శ్రీ రామ నవమి మహోత్సవాలకు హాజరుకాలేని భక్తులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. బుకింగ్ చేసుకోవడానికి చివరి తేదీ 20-03-2026 అని కామారెడ్డి తపాలా ఇన్స్పెక్టర్ సుజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.



# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

**-పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ (144) అమలు.. జిరాక్స్ సెంటర్లు, మొబైల్ ఫోన్లపై నిషేధం.**

**- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 13. (ప్రజాజ్యోతి)**

జిల్లాలో నేటి నుండి వచ్చే నెల 16 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, పరీక్షా సమయమైన ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు సెక్షన్ 163 బిఎన్‌ఎస్‌ఎస్ (గతంలో 144 సెక్షన్) అమలులో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడడం పూర్తిగా నిషేధమని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులను పరీక్షా సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని, పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది సైతం మొబైల్ ఫోన్లు వినియోగించరాదని ఎస్పీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన బందోబస్తు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పరీక్షల క్రమశిక్షణను కాపాడటంలో విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ కోరారు



# ప్రభుత్వ కార్యాలయంలో ఫర్నిచర్ విక్రయం పై దుమారం

**ఇరిగేషన్ కార్యాలయంలో ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన**

**లోపాయి కారి ఒప్పందతో ఆశాఖ ఉద్యోగి కొనుగోలు?**

**సూత్రధారి , పాత్ర దారి ఎవరు ?**





**ఆర్మూర్,మార్చ్ 13 ప్రజాజ్యోతి**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఫర్నిచర్ విక్రయం దుమారం రేపింది. ఈ విషయమే ఆ నోట ఈ నోట కుట్టడంతో అధికారులు అయోమయం లో పడ్డారు. ఆర్మూర్ పట్టణంలోని నీటిపారుదల శాఖలో టేకు కలప ఫర్నిచర్ మొత్తం లోపాయికారి ఒప్పందంతోగుట్టుగా విక్రయించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వనికి సంబంధించి ఏదైనా విక్రయించాలంటే ప్రభుత్వంసూచనల ప్రకారం టెండర్ పెట్టాలి లేదా కార్యాలయానికిఒక నోటీసు అతికించడం పత్రికల్లో ప్రకటన వేయడం చేయాలి ఆలా ఎలాంటి వి చేయకుండా వేలం నిర్వహించడం వంటి పద్ధతులను ఎంచుకుంటారు. కాగా పట్టణంలో ఇరిగేషన్ శాఖ అధికారులకు అదేం పట్టనట్టుగా గుట్టుగాఫర్నిచర్ ను ఆ శాఖలోనే పనిచేసే ఒకరికి విక్రయించినట్లు స్థానిక సిబ్బంది కూడా తెలిపారు. ఫర్నిచర్ టేకు కలప కనుక విలువ పెద్ద మొత్తంలో ఉండగా పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు కనిపిస్తున్నాయి. ఫర్నిచర్ విక్రయం బయటకు పొక్కడంతో అధికారులు జాగ్రత్తలు పడుతున్నట్టు తెలుస్తుంది. ఈ విషమై ఆ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి రాకుండానే అధికారులు ఒకరికొకరు పొంతన లేని సమాధానాలు చెబుతున్నారు. అధికారుల మధ్య సమన్వయ లోపంతో కార్యాలయంలో ఏం జరుగుతుందో ఎవరికి అంతు పట్టడం లేదు. ప్రభుత్వ ఆస్తులకు సంబంధించి విక్రయంపై నిజాలు నిగ్గు తెల్చాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫర్నిచర్ విక్రయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# ఉద్రిక్తత మధ్య ముగిసిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అంత్యక్రియలు





**ఇందల్వాయి, మార్చ్ 13,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

మండల కేంద్రంలోని లింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి అంత్యక్రియలు తీవ్ర విషాదం మరియు ఉద్రిక్తతల మధ్య ముగిశాయి. గోపి హత్యతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, ముదిరాజ్ సంఘం నేతలు గ్రామస్తులు భారీ ఎత్తున నిరసన చేపట్టారు.

**నిందితుల వెల్లడి కోసం ధర్నా**

హత్యకు పాల్పడిన నిందితుల పేర్లను పోలీసులు బహిర్గతం చేసే వరకు అంత్యక్రియలు జరిపించేది లేదని బాధితుడి బంధువులు రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రమంలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు ఆందోళనకారులను అడ్డుకోవడంతో ఒక్కసారిగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**రంగంలోకి దిగిన పోలీసులు**

పరిస్థితి విషమిస్తుండటంతో స్థానిక ఎస్సై జి. సందీప్, సీఐ వినోద్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిరసనకారులతో చర్చలు జరిపిన అనంతరం, ఈ కేసులో ఆరుగురు నిందితుల పేర్లను పోలీసులు వెల్లడించినట్లు స్థానికులు తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించి, బాధితుడి కుటుంబానికి న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించి అంత్యక్రియలకు అంగీకరించారు.

**తరలివచ్చిన జనసందోహం**

ఇమ్మడి గోపి చివరి చూపు కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు, ముదిరాజ్ నాయకులు మరియు యువకులు వేల సంఖ్యలో తరలివచ్చారు. ముదిరాజ్ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజం కోసం పనిచేసే నాయకుడిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గమని, ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


## సిరికొండలో చలివేంద్రం ప్రారంభం

నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)

సిరికొండ మండల కేంద్రంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఉప సర్పంచ్ గ్యామ శోభన్ ముందుకొచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు.
ఉప సర్పంచ్ గ్యామ శోభన్ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు, ప్రయాణికులు చలివేంద్రంలో ఏర్పాటు చేసిన మంచినీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినీల్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందూరు స్వామి, దిగంబర్, రాము, లైన్మెన్‌లు జగన్, సుభాష్, అవధూత, గంగాధర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలకు సిద్ధం.....ఎంఈవో రమేశ్




**ధర్పల్లి :మార్చి/14 (ప్రజా జ్యోతి )**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రేపటి నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రమేష్ తెలిపారు. మండలంలో 542 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు వీరికి నాలుగు కేంద్రాలు కేటాయించినట్టు చెప్పారు ధర్పల్లి లో 136 విద్యార్థులు, మోడల్ స్కూల్ 240 విద్యార్థులు దుబ్బాకలో 84 మంది విద్యార్థులు రామడుగు లో 82 మంది విద్యార్థులు, స్కూల్ యూనిఫామ్ లేకుండా వారికి నచ్చిన దుస్తులు వేసుకొని గంట ముందు పెన్నులు, పెన్సిళు ,, ప్యాడ్లు, ముఖ్యంగా హాల్ టికెట్లు తీసుకొని గంట ముందే సెంటర్లలోకి రావాలనీ మండల విద్యాశాఖ అధికారి రమేష్ శుక్రవారం తెలిపారు.

## హత్య కేసును మూడు రోజుల్లో చేదించిన పోలీసులు




**ధర్పల్లి :మార్చి/14 (ప్రజా జ్యోతి )**

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల సితాయిపేట గుడి తండాకు నివాసి జరుపుల కాంతామని అనే మహిళా మృతదేహం ఈనెల 11వ తేదీన బస్టాండ్ వెనుక ఓపెన్ ప్లాట్స్ వద్ద అనుమానస్పద స్థితిలో ఒక మహిళ శవం పడి ఉందని తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మహిళ శవం ఉందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు నిందితుడు గుండ్ల నడుకుడా నరసయ్యను అదుపులోకి తీసుకుని విచారించగా నైలాన్ తాడుతో మెడకు బిగించి హత్య చేసినట్టు ఉప్పుకున్నాడు అనంతరం నిందితుని న్యాయస్థానంలో హాజరపరచగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించి నట్టు ధర్పల్లి సీఐ బిక్షపతి. ఎస్సై శ్రీనివాస్ తెలిపారు

## అర్ అర్ నగర్ లో ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక

**కమ్మర్ పల్లి మార్చ్ 13,ప్రజా జ్యోతి.**

ప్రభుత్వం చేపట్టినటువంటి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అర్ అర్ నగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుశీల సాయన్న నిర్వహించరు.ప్లాస్టిక్ నిర్మూలనపై, వాటర్ ట్యాంక్ క్లోరినేషన్, చేశారు ప్లాస్టిక్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడడంపై వచ్చే రోగాల గురించి వివరించారు. ప్లాస్టిక్ ని పూర్తిగా నివారించాలని కోరారు. ప్లాస్టికు రహిత సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు గంగామణి, మణి,శారద, లావణ్య,, సాయమ్మ . వార్డు సభ్యులు, సిబ్బంది కారోబార్ తదితరులు పాల్గొన్నారు



# అడుగంటిన భూగర్భ జలాలు...

### ఎండుతున్న పంటలు: అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన

**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**

మార్చి 12న ప్రజా జ్యోతి పత్రికలో ప్రచురితమైన "అడుగంటిన భూగర్భ జలాలు... ఎండుతున్న పంటలు" అనే వార్తకు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. సిరికొండ మండలంలోని హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన రైతులు నిమ్మల మహేష్, నాగులపల్లి మహేష్ వారి పొలాల్లో నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోతున్నాయని వచ్చిన వార్త నేపథ్యంలో వ్యవసాయ అధికారి (ఏవో) నర్సయ్య శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన రైతుల పొలాలను పరిశీలించి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఏవో నర్సయ్య మాట్లాడుతూ, వేసవికాలంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో బోరు బావుల్లో నీటి నిల్వలు తగ్గి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై ఉన్నతాధికారులకు పూర్తి నివేదిక తయారు చేసి పంపిస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

అలాగే వేసవికాలంలో రైతులు ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకంటే ఆరుతడి పంటలు సాగు చేస్తే నష్టాలు తగ్గే అవకాశముందని సూచించారు.



దీనివల్ల బోరు బావుల్లో భూగర్భ జలాలు మరింత తగ్గకుండా కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు నీటి వినియోగాన్ని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు.

# కొండాపూర్ వీఆర్వో కళ్యాణ్‌కు రోడ్డు ప్రమాదం






**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కొండాపూర్ ముషినగర్ గ్రామ పాలన అధికారి కళ్యాణ్‌కు శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తన స్వగ్రామమైన చౌటుపల్లి నుండి ఉద్యోగ నిమిత్తం కొండాపూర్‌కు బయలుదేరిన కళ్యాణ్, బషీరాబాద్ గ్రామం దాటిన అనంతరం ప్రమాదానికి గురయ్యారు. ఈ సమయంలో ఎదురుగా వచ్చిన బీఎస్ఎన్ఎల్ వాహనం ఆయన వాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి.

ఈ ప్రమాదంలో కళ్యాణ్ కాలు తీవ్రంగా దెబ్బతిని నుజ్జునుజ్జయినట్లు సమాచారం. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను చికిత్స నిమిత్తం నిజామాబాద్‌లోని మనోరమ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.

ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు తోఫా కిట్ల పంపిణీ






**నిజామాబాద్ రూరల్: మార్చి 13 (ప్రజా జ్యోతి)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన పవిత్ర కాలమని తెలిపారు. ఉపవాసం, ప్రార్థనలు, దానధర్మాల ద్వారా మనసును శుద్ధి చేసుకునే పర్వదినమని పేర్కొన్నారు. ఇఫ్తార్ విందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను స్థానిక ముస్లిం మత పెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. పలువురు మత పెద్దలు ఆయనను ఘనంగా సన్మానించారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు అందజేస్తున్న తోఫా కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరినీ సమానంగా చూసుకుంటుందని పేర్కొన్నారు. మతతత్వ పార్టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మోపాల్ పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కౌలాస్ మోహన్, పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్, హన్మండ్లు, సడక్ శేఖర్,



ముస్లిం సోదరులు మండల మైనార్టీ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్, మొహమ్మద్ హమీద్, ఫారూఖ్, నయీం మంచిప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతికి పాలనలో భాగంగా ఫారెస్ట్ కార్యాలయం పరిశుభ్రత



**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతికి పాలన కార్యక్రమంలో భాగంగా సిరికొండ మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ఆవరణను శుక్రవారం పరిశుభ్రపరిచారు.

ఈ సందర్భంగా ఫారెస్ట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణంలో చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచే కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రత ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కార్యాలయ పరిసరాలు అందంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్. గంగారం, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు మరియు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిసిన బాల్‌నగర్ గ్రామస్థులు

### గ్రామాభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు వినతి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని జక్రాన్‌పల్లి మండలం బాల్‌నగర్ గ్రామ సర్పంచ్ కొమిరె రాజు నేతృత్వంలో గ్రామస్థులు శుక్రవారం కలిశారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యేను కలిసి గ్రామంలోని సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, మహిళా భవనం, అంగన్వాడీ కేంద్రం, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే గత కొన్నేళ్లుగా గుడిసెల్లో నివసిస్తున్న సుమారు 35 కుటుంబాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ కింద ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. గ్రామస్థుల వినతిపై ఎమ్మెల్యే భూపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యలను తప్పకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.24 కోట్ల నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఆ నిధులతో మహిళా భవనాలు, సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు గుర్తు చేశారు.



# రాజీ మార్గమే- రాజమార్గం

### ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్

### కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: పోలీస్ కమిషనర్

నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)

న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పి. సాయి చైతన్య పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు వంటి అంశాలను సులభంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకునేందుకు ఇది మంచి అవకాశం అని పేర్కొన్నారు.లోక్ అదాలత్ విధానం శాంతియుత పరిష్కారానికి దారితీస్తుందని, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో తమ సమస్యలను త్వరగా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. అందువల్ల కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

"రాజీ మార్గమే -- రాజమార్గం" అని కమిషనర్ పేర్కొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన

నిజామాబాద్ రూరల్ మార్చి, 13 (ప్రజా జ్యోతి)
మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలోని ఇందూర్ తిరుమల తిరుపతి దేవస్థానం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, స్వామివారి కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఆలయ పర్యటనలో ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజ్ ఎమ్మెల్యే భూపతి రెడ్డితో కలిసి ఆలయంలో సందడి చేశారు. ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ



చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మోపాల్ పార్టీ అధ్యక్షుడు సాయి రెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు కౌలాస్ మోహన్, పార్టీ నాయకులు ఉమ్మాజి నరేష్, సడక్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.24 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

### రాష్ట్రంలోనే అత్యధిక మహిళా భవనాలు నిజామాబాద్ రూరల్‌లోనే

**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**
రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రెడ్లపల్లి భూపతిరెడ్డి తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.24 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా భవనాలు, పాఠశాలల్లో టాయిలెట్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు వివరించారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మహిళా భవనాలు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోనే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.
మంజూరైన నిధుల వివరాలు ఇలా...
అంగన్వాడీ భవనాలు: 26
ఒక్కో భవనానికి రూ.12 లక్షల చొప్పున మొత్తం రూ.3 కోట్ల 12 లక్షలు మంజూరు.
మహిళా భవనాలు: 125
ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.12 కోట్ల 50 లక్షలు కేటాయింపు. రాష్ట్రంలోనే అత్యధిక మహిళా భవనాలు ఈ నియోజకవర్గంలోనే నిర్మించనున్నట్లు తెలిపారు.



ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్లు: 38 పాఠశాలలు
ఒక్కో పాఠశాలకు రూ.2 లక్షల చొప్పున మొత్తం రూ.76 లక్షలు మంజూరు.
గ్రామ పంచాయతీ భవనాలు: 38
ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.2 కోట్ల 60 లక్షలు కేటాయింపు.

సీసీ రోడ్లు
గ్రామాల్లో రహదారుల అభివృద్ధి కోసం రూ.5 కోట్లు మంజూరు చేశారు.
ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత మెరుగుపడి ప్రజలకు సౌకర్యాలు పెరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**మెండోరా:మార్చి /13: (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలోని నెహ్రూ నగర్ గ్రామంలో గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాటికలు, పాటల ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాధాన్యతను వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలను తెలియజేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, "హెల్మెట్ బరువు కాదు బాధ్యత" అని సూచించారు. అలాగే అతివేగంగా, రాంగ్ రూట్లో, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు వాహనం నడుపుతున్న సమయంలో సెల్ ఫోన్ మాట్లాడకూడదని సూచించారు. "జీవించు -- జీవించనివ్వు, రోడ్డు భద్రత నియమాలు పాటించు" అనే సందేశాన్ని ప్రజలకు అందించారు. సైబర్ నేరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, మోసపోతే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు. గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా ఉండాలని, అన్ని పండుగలను స్నేహపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. ఆపద సమయంలో ప్రజలు డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మెండోరా ఎస్సై జాదవ్ సుహాసిని, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నిజాంసాగర్ నీరు వృధా

### రోడ్డుపైకి వస్తున్న నిజాంసాగర్ నీరు

### వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**బోధన్ ప్రజా జ్యోతి**
నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సంగం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న మురికి కాలువలు ఇతర కాలువల ద్వారా నిజాంసాగర్ నీరు వృధాగా పోతుంది నిజాంసాగర్ నీరు మొత్తం రోడ్డుపైకి రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ప్రయాణికులు వాహన పదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వ్యవసాయ భూములకు అందే కాలువ నీరు మాత్రం మురికి కాలువలు ఇతర కాలువల ద్వారా రోడ్డుపైకి వచ్చే నీరు వృధా అవుతుందని. నీరు మాత్రం రైతుల పంట పొలాలకు చేరటం లేదని పలువురు అంటున్నారు. నిజాంసాగర్ నీటి కాలువ ద్వారా అదేవిధంగా ఇతర కాలువల ద్వారా నిజాంసాగర్ నీరు రైతుల పంట పొలాలకు చేరకుండా నీరు మాత్రం ప్రధాన రహదారితో పాటు ప్రజల ఇళ్లల్లోకి వస్తుందని దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పలువురు అంటున్నారు.



# మూడు రోజుల ఎలక్ట్రానిక్ మీడియా వర్క్‌షాప్ ముగింపు

### విద్యార్థులకు టీవీ వార్తా రచన, వీడియో ఎడిటింగ్‌పై శిక్షణ




**నిజామాబాద్ రూరల్: మార్చి, 13 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ యూనివర్సిటీ లోని మాస్ కమ్యూనికేషన్ విభాగం మరియు ఈటీవీ తెలంగాణ సమన్వయంతో నిర్వహించిన మూడు రోజుల ఎలక్ట్రానిక్ మీడియా వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది. స్క్రిప్ట్ రచన నుంచి వార్తా ప్రసారం వరకు ఎలక్ట్రానిక్ మీడియాలోని వివిధ అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.
శిక్షణ కోసం వచ్చిన ఈటీవీ ప్రతినిధులు మాస్ కమ్యూనికేషన్ విద్యార్థులకు మూడు రోజులపాటు టీవీ వార్తా రచన, వీడియో ఎడిటింగ్, వార్తల తయారీ విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.
ముగింపు కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య రాంబాబు, సోషల్ సైన్స్ డీన్ ఆచార్య రవీందర్ రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణలో ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని సిద్దిపేట పీజీ సెంటర్ నుంచి ముగ్గురు విద్యార్థులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు, అలాగే ఆల్ ఇండియా రేడియో నిజామాబాద్ కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు, ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ కార్యక్రమం నిర్వహణను పలువురు విద్యార్థులు అభినందించారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి



**వర్ని ప్రజా జ్యోతి**
విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని మాదల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాదాల సాంబశివరామ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో వడ్డేపల్లి హైస్కూల్ తో పాటు ఎస్ఎన్పూర్ బాలికల పాఠశాలతో పాటు శ్రీనగర్ పాఠశాల పాత వర్నిలోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 120 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు అనగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు జామెట్రిక్ కంబక్స్ బాక్సులు, పెన్నులు ,పెన్సిల్లు ఇతర సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాలకు గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పీవీ సుబ్బారావు ,ట్రస్ట్ మేనేజర్ రాగూర్, శివ నారాయణ, నగేష్, శివరాజు కోటేశ్వర్, భాస్కర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# కమ్మర్ పల్లి మండలం కు 65 లక్షల రూపాయల సీ సీ రోడ్స్ మంజూరు

బాల్కొండ నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజక వర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి ప్రతిపాదించిన మేరకు జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క గారు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని పార్టీ మండల అధ్యక్షులు రవి తెలిపారు. అందులో కమ్మర్ పల్లి మండలం కు 65 లక్షల రూపాయలు కమ్మర్ పల్లి కి 25 లక్షలు చౌట్ పల్లి కి 10 లక్షలు కోనాపూర్ 10 లక్షలు ఉప్లూర్ 10 లక్షలు హాస కొత్తూరు 5 లక్షలు ఇనాయత్ నగర్ కు 5 లక్షలు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క గారికి నియోజక వర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి గారికి కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.